www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


SCAN ME

యాదాద్రి భువనగిరి | శనివారం 22, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 184 | పేజీలు: 08 | వెల: 5/

తెలంగాణలో భారీగా
## ఐపిఎస్‌ల బదిలీ

- స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ
- పలు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

హైదరాబాద్,నవంబర్21(వార్త వేదిక సూర్య): తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త




ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను

మిగతా 2లో..

తెలంగాణ గ్లోబల్ గ్రోత్
## ఇంజన్ కావాలి

- 2047 తెలంగాణ విజన్ డాక్యుమెంట్ లో విద్య, స్కిల్స్, ఉపాధి రంగాలకు పెద్దపీట
- దేశాన్ని ముందుకు నడిపించిన వ్యక్తులను సృష్టించింది జేఎన్టీయూ
- చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి, పుస్తకాలు ల్యాబ్ లకు దగ్గరగా ఉండండి
- స్టార్టప్‌లకు కేంద్రంగా తెలంగాణ కేంద్రం
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను ఆధునికరిస్తున్నాం
- జేఎన్టీయూ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుంది
- జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల ప్రారంభ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్, నవంబర్21(వార్త వేదిక సూర్య): తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్లో విద్య, నైపుణ్యాలు, ఉపాధికి పెద్దపీట వేస్తున్నాం, తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలి, ఆ ఇంజన్‌ను ముందుకు నడిపేది జేఎన్టీయూ అనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సావనీర్‌ను ఆవిష్కరించి, పూర్వ విద్యార్థులను సన్మానించిన అనంతరం ప్రసంగించారు.


గత అరవై ఏళ్లలో లక్షలాది ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పరిపాలకులు, స్వప్నదృష్టలను

మిగతా 2లో..

పంచాయితీ రిజర్వేషన్లపై
## కసరత్తు

- నేడు జివో విడుదల చేయనున్న పంచాయితీరాజ్ శాఖ
- ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు

హైదరాబాద్,నవంబర్21(వార్త వేదిక సూర్య): పంచాయితీ ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది.




మిగతా 2లో..

హైదరాబాద్ చేరుకున్న
## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి


హైదరాబాద్,నవంబర్21(వార్త వేదిక సూర్య): ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.



ఎన్‌కౌంటర్లపై
## మావోల ఆగ్రహం

- 23న భారత్ బంద్‌కు పిలుపు
- అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల

రాయపూర్,నవంబర్21(వార్త వేదిక సూర్య): మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు




మిగతా 2లో..

బీఆర్ఎస్ హయాంలో
## ఫామ్‌హౌజ్ పాలన

- పచ్చకామెర్లు సోకిన వ్యక్తి కెటిఆర్
- ఘాటుగా విమర్శించిన ఎంపి చామల

హైదరాబాద్,నవంబర్21(వార్త వేదిక సూర్య): పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగానే కనపడుతోందని.. కేటీఆర్‌కి కూడా అలాగే ఉందని మాజీ మంత్రి కేటీఆర్ కి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఫాం హౌస్ పాలన తప్పా.. ప్రజాపాలన ఎక్కడా



మిగతా 2లో..

హమాస్ తరహాలో దాడులు..
ఆయుధాల
## సమీకరణ

- ఆయుధాగారాలుగా ఆస్పత్రుల ఎంపిక
- ఎన్ఐఏ దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్రలు

న్యూఢిల్లీ,నవంబర్21(వార్త వేదిక సూర్య): ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది.




మిగతా 2లో..

అబద్దాల ప్రచారంలో
## కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,నవంబర్21(వార్త వేదిక సూర్య): పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడు తున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్

మిగతా 2లో..




ట్రేడ్ లైసెన్స్
## ఫీజులో మోసం

- అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు

హైదరాబాద్,నవంబర్21(వార్త వేదిక సూర్య): అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో

మిగతా 2లో..

ఢిల్లీలో ప్రమాదకరంగా
## గాలి కాలుష్యం

- మరింతగా క్షీణించినట్లు గుర్తింపు
- స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు
- ప్రజలను హెచ్చరించిన అధికారులు



న్యూఢిల్లీ,నవంబర్21(వార్త వేదిక సూర్య): ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూరిఫైయర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని,

మిగతా 2లో..




GHMC
hmda Growing Global
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
Sale Of GHMC TDR
Mob : 9393929595

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. శని, ఆదివారాల్లో జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మొత్తానికి ఇటీవల కేబినేట్‌లో ఆమోదించిన మేరకు డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్ విడుదల కానుంది.

# తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకోందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

(మొదటి పేజీ తరువాయి)

ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులి చ్చారు. తెలుగు రాష్ట్రాల్లో( పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇంతవరకు ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

## ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్

న్యూఢిల్లీ,నవంబర్21(వార్త వేదిక సూర్య):

దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్క సారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.



# నేడు ఓయూలో జాబ్‌మేళా

హైదరాబాద్,నవంబర్21(వార్త వేదిక సూర్య):

ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న శనివారం ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని ,(టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్ )25 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూని వర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్స్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు 7799884996, 7799464344 నంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 22 ,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాలుష్యాన్ని నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాల పాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి.

మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు– వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భారీ న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

## బీఆర్‌ఎస్ హయాంలో

# ఫామ్‌హౌజ్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

చేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో కేబినెట్‌లో అన్ని నిర్ణయాలు జరుగుతాయని కేటీఆర్ గతంలో ఒప్పుకున్నారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని విమర్శించడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. రేవంత్‌రెడ్డి కుటుంబంలో ఎంతమంది తమ ప్రభుత్వంలో ఉన్నారో కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లాగా ఇంట్లో ఉన్నోళ్లందరికీ రాజకీయ పదవులను తమ ప్రభుత్వంలో ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేటీఆర్ పదేళ్లు ఏం చేశారని, తెలంగాణకు తీసుకువచ్చిన పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ అండ్ కో తెలంగాణకు మంచి చేయరని... తాము చేస్తుంటే అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు.

వ్యాపారవేత్తలను కేటీఆర్ బెదిరించారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ని ఓడగొట్టినా కేటీఆర్‌కు బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. చివరికి జూబ్లీహిల్స్‌లో ఓడగొట్టినా కేటీఆర్ మారడం లేదని విమర్శలు చేశారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఒక ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తేనే మాజీ మంత్రి కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ విమర్శించారు. ఇంకో రెండు ఉప ఎన్నికలు వస్తే కేటీఆర్ అమెరికా పారిపోతారని ఎద్దేవా చేశారు. నేతలు ఎవరైనా తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దమ్ము, ధైర్యం ఏంటో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చూపెట్టారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓటమికి బాధ్యత వహిస్తూ కేటీఆర్ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. జైలుకు పోవాలనే ఉత్సాహం కేటీఆర్‌కు ఎక్కువగా ఉందని సెటైర్లు గుప్పించారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకున్న సొమ్ముతో కేటీఆర్ విర్రవీగుతున్నారని మండిపడ్డారు. రూ. 55 కోట్ల విలువ చేసే 20 ఎకరాల భూమిని సిరిసిల్ల జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడికి కేటీఆర్ కట్టబెట్టారని ఆరోపించారు. ఫార్ములా ఈ కారు రేసు కేసు గురించి కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో ఒకలా, కోర్టులో మరొకలా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. జాతిపితలా కేటీఆర్ బిల్డప్ ఇస్తున్నారని దెప్పిపొడిచారు. కేటీఆర్ ఆరోపణలపై తమ ప్రభుత్వం లెక్కలతో సహా బయటపెట్టిందని స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై కేటీఆర్, హరీశ్‌రావు వెంటనే స్పందించాలని ఛాలెంజ్ చేశారు.

కేటీఆర్ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే.. మరోవైపు అరెస్ట్ కాకుండా కోర్టు మెట్లు ఎక్కుతున్నారని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఎద్దేవా చేశారు.

# అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

(మొదటి పేజీ తరువాయి)

లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్దాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

## హమాస్ తరహాలో దాడులు..

# ఆయుధాల సమీకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడింది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ వురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు. ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది. కారు బాంబు పేలుడుకు ముందే, డ్రోన్లకు భారీ ఆయుధాలను అమర్చి, రాకెట్లను తయారు చేసి, రద్దీ ప్రదేశాల్లో దాడులకు పాల్పడేందుకు సాంకేతిక సహకారాన్ని డానిష్ అందించాడని ఎన్ఐఏ ఓ ప్రకటనలో తెలిపింది. సూసైడ్ బాంబర్ ఉమర్‌తో సహ కుట్రదారుగా డానిష్ పని చేసినట్లు తెలిపింది. మీడియా కథనాల ప్రకారం, పెద్ద బ్యాటరీలతో అత్యంత శక్తిమంతమైన బాంబులను తీసుకెళ్లగలిగే డ్రోన్లను తయారు చేయడానికి డానిష్ ప్రయత్నించాడు. ఆయుధాలతో కూడిన డ్రోన్లను తయారు చేయడంలో అతనికి అనుభవం ఉంది. రద్దీ ప్రదేశాల్లో డ్రోన్ల దాడి చేయాలని నిందితులు ప్రయత్నించారు.

# తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దిన ఈ పవిత్ర స్థలంలో నిలబడి మాట్లాడటం ఒక అపూర్వమైన ఆనందం అని డిప్యూటీ సీఎం అన్నారు. జేఎన్టీయూ సంస్థకు భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఉండడం ఎంతో సార్ధకమైందనీ అభిప్రాయ వ్యక్తం చేశారు. ఎందుకంటే, భారత భవిష్యత్తు విజ్ఞానంపై, ఆధునిక సంస్థలపై, యువత ధైర్యంపై నిర్మితమవుతుందని పండిట్ జవహర్లాల్ నెహ్రూ విశ్వసించారు అని తెలిపారు. సాంకేతిక విశ్వవిద్యా లయాలు దేశ పురోగతికి ఇంజిన్‌గా మారాలి అని ఆయన కలగన్నారు.

1965లో నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజ్‌గా ప్రారం భమై, 1972లో దేశ మొదటి సాంకేతిక విశ్వవిద్యాల యంగా



ఎదిగి, నేడు 100 ఎకరాల కూకట్‌పల్లి క్యాంపస్‌గా జేఎన్టీయూ ప్రపంచ ఖ్యాతిని పొందింది అన్నారు. జేఎన్టీయూ ఆ కలను మాత్రమే కాదు, దానిని అధిగమించి అనేక విజయాలను సాధించింది అన్నారు. గన్‌ఫౌండ్రీ, మసాబ్ ట్యాంక్ నుండి AI, క్వాంటమ్ టెక్నాలజీ, గ్లోబల్ ఇన్నోవేషన్ వరకు జేఎన్టీయూ ప్రస్థానం దేశ చరిత్రలో లిఖించదగిన గొప్ప సాహసోపేతమైన అధ్యాయం అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం జేఎన్టీయూకి సంబం ధించిన ప్రస్థానాన్ని ఒక సామెత ద్వారా వివరించారు.

"సిలికాన్ వాలీలో ఒక రాయి విసిరితే అది IITian లేదా జేఎన్టీయూ అలుమ్ని మీద పడుతుంది."

సర్కార్ ప్రతినిధిగా నేను రాళ్లు విసరమని చెప్పలేను.. కానీ ఆ గణాంకం మాత్రం వాస్తవమని జేఎన్టీయూ విద్యార్థుల ప్రస్థానం గురించి చతురొక్తులతో సభిక్కులను నవ్వించారు.

ISRO నుండి Google వరకు, DRDO నుండి Tesla వరకు, పబ్లిక్ సెక్టార్ నాయకత్వం నుండి డీప్-టెక్ స్టార్టప్‌ల వరకు జేఎన్టీయూ భారతదేశాన్ని ముందుకు నడిపించిన తరాలను సృష్టించిందనీ డిప్యూటీ సీఎం వివరించారు.

జేఎన్టీయూ పూర్వ విద్యార్థుల జాబితాను ఒకసారి పరిశీలిస్తే అలుమ్ని జాబితా ఒక హాల్-ఆఫ్-ఫేమ్ మాదిరిగా ఉంది అన్నారు. డా. జి. సతీష్ రెడ్డి, డా. టెస్సీ థామస్,డా. అవినాష్ చంద్రా, మహేందర్ రెడ్డి మరియు నిత్యం నిశ్శబ్దంగా దేశ నిర్మాణంలో భాగస్వాములవుతున్న వేలాది ఇంజనీర్లు ఇక్కడి వారే అని వివరించారు.

జేఎన్టీయూఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదు, ఒక జాతీయ ఆస్తి డిప్యూటీ సీఎం అభివర్ణించారు.

జేఎన్టీయూ ఎల్లప్పుడూ తెలంగాణకు బలమైన భాగస్వామి. నిజా యితీతో ప్రవేశ పరీక్షలు, అనుబంధ కాలేజీలకు నైతిక మార్గ నిర్దేశం, రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ హబ్‌గా మార్చే ప్రభుత్వ లక్ష్యానికి అపూర్వ సహకారం అందిస్తుందని తెలిపారు. జేఎన్టీయూ కుటుంబంలో భాగమవడం దాని ప్రభావం, వ్యాప్తిని తెలియజేస్తుందని అన్నారు. ప్రతి వర్షంలో మేము మరమ్మతు చేసే గుంతల కంటే ఎక్కువ ఇంజనీర్లను జేఎన్టీయూ తయారు చేసింది. ఈ రెండూ తెలంగాణ అభివృద్ధికి అత్యవసరం అని ప్రభుత్వ ప్రతినిధిగా తాను భావిస్తున్నట్టు తెలిపారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగ పునర్నిర్మాణం జరుగుతోందనీ తెలిపారు.

తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం రిక్రూట్మెంట్ పరీక్షలో నమ్మ కాన్ని, పారదర్శకతను, గౌరవాన్ని పునరుద్ధరించాము అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో టెక్నికల్ ఎడ్యుకేషన్ ను ఆధునికీకరిస్తున్నాం, ITIsను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నాం, ఇండస్ట్రీ 4.0 యుగానికి యువతను సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు.

65 ఐటిఐ లను ఇప్పటికే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం రాష్ట్రంలో మొత్తం 104 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి రాష్ట్ర యువతకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. జేఎన్టీయూ సరి సమానంగా భారత్ స్కిల్ యూని వర్సిటీని నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.

విద్య ఖర్చు కాదు, అది భవిష్యత్తు మీద పెట్టుబడి అన్నారు. జేఎన్టీయూ యొక్క న్యాయమైన సమస్యలైన భూమి లీజ్ సమస్య పరిష్కారం, లీజ్‌రెంట్, ప్రాపర్టీ ట్యాక్స్ మినహాయింపు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పునరుద్ధరణకు 800 కోట్లు వీటన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుంది అన్నారు. ఉద్యోగం కోరేవారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగండి, ఇంజనీరింగ్‌లో సమయాన్ని సెమిస్టర్లలో కొలుస్తారు.. ఒత్తిడిని బ్యాక్‌లాగ్‌లలో కొలుస్తారు అని నాకు తెలుసు! కానీ మార్కుల కంటే ముఖ్యమైనది. ఆసక్తి, ధైర్యం, ఆవిష్కరణ కానీ ప్రస్తుత విద్యార్థులకు డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. ప్లేస్ మెంట్లు ముఖ్యం, ప్యాకేజీలు ముఖ్యం. కానీ భవిష్యత్తు అవకాశాలు సృష్టించే వారికి చెందుతుంది, వేచి చూసేవారికి కాదు అన్నారు. 2027 నాటికి భారతదేశంలో 1000o యూనికోర్న్ స్టార్టప్‌లు ఎదగనున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఈ విప్లవానికి ప్రధాన కేంద్రంగా మారడానికి సిద్ధమైంది అని తెలిపారు. జేఎన్టీయూలో ఇప్పటికే రోల్ మోడల్స్ ఉన్నారు జాతీయ గుర్తింపు పొందిన నితిన్ వంటి స్టార్టప్ నాయకులు. ఇలాంటి కథలు మరిన్ని జేఎన్టీయూ నుంచి రావాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. EDC, టెక్ బిజినెస్ ఇన్‌క్యూబేటర్, J-Hub అన్నిటిని ఉపయోగించండి. ప్రభుత్వం మీతో పాటు నడుస్తుంది అని భరోసా కల్పించారు.

మీ స్టడీ టైమ్ కంటే స్క్రీన్ టైమ్ ఎక్కువైతే, మీ డిగ్రీ ప్రమాదంలో ఉంటుంది.. మరియు మీ బ్యాటరీ మాత్రం ఖచ్చితంగా తగ్గుతుంది, చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి. పుస్తకాలు, ల్యాబ్‌లు, మెంటర్‌లు, అవకాశాలకు దగ్గరగా ఉండండి అని ప్రస్తుత విద్యార్థులకు ప్రేమ పూర్వక సలహా ఇస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

జేఎన్టీయూ విద్యార్థులు ఇండియాను నడిపించాలి, ఇండియా పరుగులు తీస్తున్నప్పుడు మొబైల్ స్క్రోలింగ్‌లో ఉండకండి అన్నారు. భవిష్యత్ అవసరాలు ప్రపంచం వేగంగా మారుతోంది. పరిశ్రమకు నైపుణ్యవంతులైన, ఇన్నోవేటివ్, ఇండస్ట్రీ-రెడీ ఇంజనీర్లు కావాలి. కరికులం రిఫార్మ్, ఇంటర్న్ షిప్‌లు, ఇండస్ట్రీ భాగస్వామ్యం, మల్టీ-డిసిప్లినరీ అభ్యాసం మరింత బలపడాలి అన్నారు. కొత్త టెక్నాలజీలతో పాటు కోర్ బ్రాంచ్‌లను బలపరచాలి అని డిప్యూటీ సీఎం సూచించారు.

ఈ రాష్ట్రాన్ని నిర్మించడంలో, ఈ దేశాన్ని సేవించడంలో ముందుండే ఒక గొప్ప సంస్థను నిర్మించినందుకు అధ్యాపక వర్గానికి, పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.

సాహసంగా కలలు కనండి, భయంలేకుండా ఆవిష్కరించండి. వినయంతో సమాజానికి సేవ చేయండి అని డిప్యూటీ సీఎం విద్యార్థులకు సూచించారు.మొదటి 60 సంవత్సరాలకంటే వచ్చే 60 సంవత్సరాలు మరింత మహోన్నతంగా జేఎన్టీయూ ఉండాలనీ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, యూనివర్సిటీ రెక్టార్ విజయ్ కుమార్, రిజిస్టర్ కే వెంకటేశ్వరరావు, ఉన్నతాధికారులు కృష్ణ ఆదిత్య, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహణ

**దంతాలపల్లి,నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని స్థానిక అక్షర హైస్కూల్లో జరిగినటువంటి జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయి లో భాగంగా మండలంలోని ఆరు గవర్నమెంట్ హై స్కూల్స్ మరియు ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ట్రస్మ నూతన అధ్యక్షులు అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ సింగారపు యాకయ్య మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాల పట్ల ప్రజలను చైతన్యం పెంపొందించేలా జన విజ్ఞాన వేదిక వారు చేస్తున్నటువంటి కృషిని కొనియాడారు అదే విధంగా పిల్లలు కూడా ప్రతి విషయాన్ని సైన్స్ కోణంలోనే ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థిని విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని తద్వారా ఉన్నత చదువులలో సైన్స్ అప్లికేషన్ విధానాన్ని కొనసాగించాలని విలువైన సమాచారాన్ని అందించారు తదుపరి మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోల బహుకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కార్యదర్శి టి. శ్రీధర్ చకుముకి పరీక్షల కన్వీనర్ టి.రఘురాం వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుద్దాలలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు

**జెండాను ఆవిష్కరించిన సుద్దాల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతి రాము ముదిరాజ్.**

**సాహసానికి ధైర్యానికి నిలువెత్తు నిదర్శనం ముదిరాజులు.**

**మత్స్యకారుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి.**

**సుద్దాల గ్రామ ముదిరాజు సంఘము అధ్యక్షుడు దొంతి రాము.**

**గుండాల, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామం మత్స్యకారుల సంఘం అధ్యక్షులు దొంతి రాము ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు జెండా ఆవిష్కరణ నిర్వహించి మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దొంతి రాము



మాట్లాడుతూ ఎంతటి విపత్కర పరిస్థితిలో అయినా ధైర్యంగా ఎదుర్కొంటూ జీవనం కొనసాగిస్తున్న మత్స్యకార కుటుంబ సభ్యులకు మత్స్యకారుల యొక్క సమ గ్రత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడలని ప్రభుత్వాలు కృషి చేయాలని తెలిపారు. తరతరాలుగా అనచివేతకు గురైతు కాయ కష్టాలు చేస్తూ కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్య కార కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని మత్స్యకార వృత్తికి ప్రభుత్వ పెద్దలు విప్లవత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షుడు దొంతి రాము,దొంతి నర్సయ్య,దొంతి అంజయ్య, కొలిపకా సంజీవ, ఇదునూరి నర్సింలు,దొంతి ధర్మయ, దొంతి రాజయ్య,దొంతి యాదగిరి, దొంతి వెంకటేష్, తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

## చేనేత రుణమాఫీకి రూ.33 కోట్లు విడుదల పట్ల హర్షం

**పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు**

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** చేనేత కార్మికుల రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 33 కోట్లు విడుదల చేయడం పట్ల పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక పద్మశాలి చేనేత కార్మిక సంఘం భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ సంఘటితంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రుణమాఫీ కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మహా ధర్నా కార్యక్రమానికి తరలివచ్చిన కార్మికులు, కార్యక్రమానికి సహకరించిన నాయకులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్, జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు భారత భూషణ్, నాయకులు కూరపాటి బాబు, జోగు శ్రీను, ఏలే శ్రీనివాస్ , కటకం శ్యాంసుందర్, పొట్ట బత్తిని వేణు, బోడ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.





# గతుకుల రోడ్లకు మోక్షం..

## యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు ప్రారంభం

### అధికారులను ఆదేశించిన జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
అత్తాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, గతుకుల సమస్యలను పరిష్కరించేందుకు జోన్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తక్షణ చర్యలు చేపట్టారు.

ఈ మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులను వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశిస్తూ 44 లక్షల రూపాయలు విడుదల చేస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, బీజేపీ నాయకులు వై. శ్రీధర్, మొంద్రా కొమరయ్య, టిడిపి సీనియర్ నాయకులు మేడమ్ రామేశ్వరరావు తదితరులు జోనల్ కమిషనర్‌ను కలిసి డివిజన్‌లో నెలకొన్న గతుకుల రోడ్ల సమస్యపై వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కమిషనర్, రోడ్ల మరమ్మతులు మరియు కొత్త రోడ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలని సూచించారు. మరోవైపు, శు క్రవారం నాడు న్యూ ఫ్రెండ్స్ కాలనీలో 50 లక్షల వ్యయంతో చేపట్టిన కొత్త రోడ్డు నిర్మాణ పనులకు అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగే వెంకటేష్, శ్రీపాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళన వెంటనే చేపట్టాలి : సిపిఐ

**వలిగొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల నిండిన సందర్భంగా ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత ఆదిలాబాద్ బాసర నుండి బయలుదేరింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు వలిగొండ మండల కేంద్రానికి గల జాత చేరుకుంది. ఈ జాతకి కామ్రేడ్ పర్శ్య పద్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, కామ్రేడ్ వలి ఉల్లా ఖాద్రి ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, డిజి నరేంద్ర ప్రసాద్ రాష్ట్ర రైతు సంఘం ఉప కార్యదర్శి నాయకత్వానికి పూలమాల వేశారు. వలిగొండ సిపిఐ మండల సమితి ప్రజా సంఘాలు స్వాగతం పలికాయి. అనంతరం మండల కేంద్రంలో సభ నిర్వహించారు .ఈ సందర్భంగా పశ పద్మ మాట్లాడుతూ ప్రజల హక్కులు సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని పోరాటాల ద్వారా అనేక హక్కులను చట్టాలను సాధించుకున్నామని వివరించారు. ఎన్నికల కమిషన్ నుంచి అన్ని సంస్థలను బిజెపి ప్రభుత్వం తమకు అనుకూలంగా లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. దేశంలోని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను విచ్ఛిన్నకరం చేస్తున్నారని అన్నారు. అనేకమైన మేధావులని పై దాడి చేస్తున్నారని ప్రశ్నించే గొంతులను ఉద్యమకారులను అక్రమ కేసులతో నిర్బంధిస్తున్నారు అని అన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని బూట కపు ఎన్కౌంటర్లు బిజెపి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు రోడ్లపైకి రావాలని అన్నారు. మూసి ప్రక్షాళన చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగోని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, వేషాల అశోక్, ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఐ ఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, రామన్నపేట మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, పోచంపల్లి మండల కార్యదర్శి గోదల నాగభూషణ్, నాయకులు ఎలగందుల అంజయ్య, సల్వాద్రి రవీందర్,బాలగోని సత్యనారాయణ, పోలేపాక యాదయ్య, నరిగ యాదయ్య, కట్ల యాదగిరి,సుద్దాల సాయి కుమార్, మారోజు నరసిమాచారి, కనక పోయిన ఆంజనేయులు పులిపలుపుల మల్లేష్ మచ్చ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భాగస్వామ్యం దేశభక్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది : అకేం మల్లేష్ యాదవ్

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
మైలార్‌దేవ్‌పల్లిలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో "వందేమాతరం" 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 120మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని ప్రతిభింబించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అకేమ్ మల్లేశ్ యాదవ్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న 150 ఏళ్ల "వందేమాతరం" సంబరాల్లో భాగంగా మైలార్‌దేవ్‌పల్లిలో ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల భాగస్వామ్యం దేశభక్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా "వందేమాతరం" గేయం కొత్త తరానికి పరిచయం అవుతూ, దేశ స్ఫూర్తిని పదికట్టేలా మారిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజు నర్సింహ, వల్లూరి శ్రీనివాస్, జెం శ్రీను, రామారావు, సీనియర్ నాయకుడు అకేమ్ శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి మండలంలో 25 కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

**పాలకుర్తి,నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
పాలకుర్తి మండలంలోని వాల్మీడి, ముత్తారం, నర్సింగాపురం గ్రామాల్లో సాగునీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల నిల్వ, రైతాంగానికి శాశ్వత ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 25 కోట్ల రూపాయల చెక్‌డ్యాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశశ్విని రెడ్డి శంకుస్థాపన చేసి అధికారులతో కలిసి పనుల పురోగతి, నిర్మాణ రూపకల్పన గురించి సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గం వ్యవసాయం ఆధారిత ప్రాంతం. ప్రతి గ్రామానికి నిల్వనీటి సౌకర్యాలు, సాగునీటి భద్రత అత్యవసరము. వాల్మీడి, ముత్తారం, నర్సింగాపురం గ్రామాల్లో చేపట్టనున్న ఈ చెక్‌డ్యాం పనులు పూర్తయ్యాక వేల ఎకరాలకు జీవదాయిని



అవుతాయి. రైతుల కలలు నిజమవుతాయి. ప్రతి బీడు నేలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. అధికారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్య తతో, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశిం చారు. వర్షాకాలానికి ముందు ముఖ్యమైన దశలను ముగించాలంటూ సూచించారు. చెక్‌డ్యాం ప్రాంతాల్లో చెట్లు నాటడం, పక్క ప్రాంతాలను అభివృద్ధి చేయడం వంటి చర్యలను కూడా పరిగణన లోకి తీసుకోవాలని చెప్పారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తమ ప్రాంతాల్లో భారీ నిధులతో చెక్‌డ్యాం పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ సంపదను కొల్లగొట్టి అదాని, అంబానీలకు అండగా నిలుస్తున్న మోడీ

**ప్రజా సమస్యలపై విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నిరంతరం పోరాటం ● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ**



**మోత్కూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
దేశ సంపదనలో 80 శాతం ఉండి ప్రధాని మోడీ ఊడిగం చేస్తూ వేద మధ్యతరగతి నడిపిస్తున్న వ్యాపారులపై పెత్తనం చెలాయించి బడా వ్యాపారులు ఆదాని, కూడా అంబానీలకు అండగా నిలుస్తున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి ముగింపు ఉత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా బాసర నుంచి ఖమ్మం వరకు సిపిఐ రాష్ట్ర కమిటీ చేపట్టిన ప్రచార జాత శుక్రవారం నాడు వలిగొండ మీదుగా మోత్కూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ప్రచార జాత లో పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రజలకు రిజర్వేషన్ కావాలి, ఉచిత విద్యా కావాలి అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్పటికీ... నేటి దేశంలో మోడీ అవేమీ ఇవ్వకుండా పేదవారిని ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో వందమంది విద్యార్థులు ఉంటే 80 శాతం వరకు 5వ తరగతి వరకే చదువుకుంటున్నారని , ఇది కేంద్ర రాష్ట్ర వైఫల్యాలు కావా.. అని ప్రశ్నించారు.

దేశంలో 30 కోట్ల మందిని నిరుద్యోగులు ఉన్నారని.... 2014 ఎన్నికల ముందు నరేంద్ర మోడీ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటాలతో అధికారంలోకి వచ్చారని.... నేడు ఆయన హామీలు ఎక్కడ అమలు అవుతున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ చోరీ చేసి భాజపా కూటమి గెలిచిందన్నారు. పుట్టిన తేదీ దళితులను, మైనార్టీలను భాజపా నేతలు అడుగుతున్నారని నరేంద్ర మోడీ పుట్టినప్పుడు ఆయన పుట్టిన తేదీ గుర్తుందా.... ప్రశ్నించారు. భారతదేశంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని సిపిఐ పార్టీ అనేక ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. బునాదిగాని, పిల్లాయిపల్లి కాల్వల కోసం సిపిఐ అనేక పోరాటం నిర్వహించిందని.... తమ పోరాటంలో భాగంగా బునాది కాల్వకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు.

అంబేద్కర్ చెప్పిన విధంగా ప్రతి పౌరుడికి ఉండటానికి ఇల్లు... బ్రతకడానికి హక్కు ఉండాలని కోరుకునేవారని ... కానీ నేడు మధ్యతరగతి ప్రజలు బ్రతికే అవకాశం లేకుండా మోడీ ఆదాని అంబానీలకు దేశ సంపదనను 40 శాతం కట్టబెట్టి త్రీవ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నిజాం నిరంకుశ పాలన, ఫాసిస్టు చర్యలు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్, బిజెపి.బీజం పోస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నాడు రామన్నపేట నియోజకవర్గంలో దివంగత మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి , బీను సోములు, కొనతం బక్కారెడ్డి పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. పత్తి పండించిన రైతులకు7 క్వింటాల మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని... రైతు పండించిన పత్తిని మొత్తాన్ని కొనుగోలు చేయాలని పశ్య పద్మ డిమాండ్ చేశారు. పత్తి రైతులకు స్లాబ్ బుక్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కాపాస్ యాప్ ను వెంటనే రద్దు చేయాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఐ భారీ బహిరంగ సభకు కార్మికులు కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత గర్జించిన పార్టీ ఉందంటే అది సిపిఐ పార్టీ మాత్రమేనని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ వాదాన్ని దేశ విముక్తి కోసం సిపిఐ రాజిలేని పోరాటం నిర్వహించిందని చెప్పారు. రాష్ట్రంలో నాడు ఆరుట్ల కమలా దేవి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి వీరోచిత పోరాటాలు నిర్వహించి నట్లు తెలిపారు. హైదరాబాద్ సంస్థాన్ నుంచి విలీనం చేసుకొని ప్రతి మనిషికి ఇల్లు కావాలని ప్రతి పేదవాడికి భూమి కావాలని పేద ప్రజల కోసం పోరాటాలు నిర్వహించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నది దేశంలో ఏకైక పార్టీ సిపిఐ పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. గత 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతానికి సాగు తాగునీరు అందక రైతాంగం త్రీవ ఇబ్బందులు గురవుతుందని.... ఇందుకోసం నిర్మించిన బునాధిగాని కాల్వ పనులు నత్తనడకనే నడుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా సాగునీరు అందించి రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ బునాది గాని కాల్వ ,గంధమల్ల రిజర్వాయర్ ద్వారా రైతాంగానికి సాగునీరు అందక రైతులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బునాది కాల్వ 30 ఏళ్ల క్రితం పనులు ప్రారంభం అయితే నేటికీ ఇంకా పనులు పూర్తి కాకపోవడం పాలక ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. పత్తి రైతులు పండించిన రైతులు అమ్ముకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకులు కమ్యూనిస్టు నాయకులను అర్బన్ నక్స్ లెట్స్ విమర్శిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని అన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ తమ పార్టీ ఆవిర్భవించిందని అప్పుడు ఆ పార్టీ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పేదల కోసం ఆవిర్భవించడం సిపిఐ పార్టీ వందేళ్ల చరిత్రలో పేద ప్రజల కోసం భూమికోసం భుక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. భారత దేశ స్వాతంత్ర ఉద్యమం తోపాటు తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిదని తెలిపారు.

పేద ప్రజల కోసం అప్పటి ప్రధాని దివంగత ఇందిరాగాంధీ ప్రభుత్వ హాయంలో బ్యాంకులలో పెట్టుబడిదారులకు మాత్రమే బ్యాంకులు ఉండేవని పేద ప్రజల కోసం బ్యాంకులను ఏర్పాటు చేయాలని మొట్టమొదటిగా కొట్లాడిన పార్టీ సిపిఐ నేనని అన్నారు. దేశంలో సెక్యులర్ పార్టీ ఉండాలని అందుకోసం సమసమాజం నిర్మాణ పోరాటాలలో సిపిఐ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సిపిఐ పోరాటంలో తమ నాయకులు అనేకమంది అమరుల య్యారని అన్నారు. నాడు భగత్ సింగ్ అనుకున్నట్లుగానే దేశం సమగ్ర అభివృద్ధి.దిశగా నడవాలని. పెట్టుబడు దారుల కోసం కాదని పేర్కొన్నారు. ఈ సభకు సిపిఐ మండల కార్యదర్శి అన్నప్ వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పలయ్య ఆధ్వర్యంలో కళాకారులు పాడిన పాటలను ప్రజలను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు చేడే చంద్రయ్య, బోలగాని సత్యనారాయణ గౌడ్ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డి.జి నరేంద్ర ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇమ్రాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రజానాట్యం మండలి జిల్లా అధ్యక్షులు బుషిపాక నర్సిం హ్మా ,సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పాశికంటి లక్ష్మీ నర్సయ్య అడ్డగూడూరు సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్,, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య , స్థానిక నాయకులు పులకరపు మల్లేశం, పోచం కన్నయ్య, గొలుసుల యాదగిరి బీసు సత్తయ్య,, బత్తిని శ్రీనివాస్, జంపాల జయమ్మ, తొంట మాధవి, పెండెం వెంకటేశ్వర్లు, బోడ సోమనర్సయ్య , నిలిగొండ అశోక్ , జంగ నర్సయ్య, పురుగుల రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత**

**మోత్కూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
మహిళ, విద్యార్థినులకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విపలమైయ్యాయని ఎస్.ఎఫ్. ఐ కేంద్ర సభ్యురాలు మేడబోయిన మమత ఆరోపించారు. శుక్రవారం నాడు స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ సమావేశం జరిగింది. అంతకముందుగా పట్టణంలో వందలాది విద్యార్థినులచే ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిగా లక్ష్యాలు కలిగిన జెండాను మమత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలనుద్దేశించి మమత మాట్లాడుతూ. దేశంలో మహిళలు విద్యార్థినీలపై దాడులు, అత్యాచారాలు మనాభంగాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. సంక్షేమ హాస్టళ్లలలో వసతి విద్యార్థినులకు సానిటరీ మిషన్లు అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. 'ఆడపిల్లలను పుట్టనిద్దాంఆడపిల్ల చదవనిద్దాం.. ఆడపిల్ల కాపాడుకుందాం" అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ముందుకు సాగుతుందని తెలిపారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో విద్యార్థీలకు ఇచ్చిన స్కూటీల హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ హాస్టళ్లలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం విద్యా వ్యవస్థను కాషాయవర్ణం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షత నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి నిత్యం మహిళ, విద్యార్థీనీలపై జరుగుతున్న దాడులకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలకు నెరవేర్చడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమె య్యాయని విమర్శించారు. ఇప్పటికైనా మహిళ, విద్యార్థీనీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, హిందు రాణి, దరావత్ జగన్, పుట్టల ఉదయ్,జిల్లా కమిటీ సభ్యులు నేహాల్,నరేందర్, స్థానిక నాయకులు అక్షిత, మానస, ప్రశాంతి, ప్రసన్న,, మానస, కావేరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఒకే వార్డులో మూడు వైన్స్‌లా..?

**కొత్త షాపుకు పర్మిషన్ ఎలా ఇచ్చారు సారు....**

**మద్యం దుకాణాల అడ్డాగా మారిన హౌసింగ్ బోర్డ్ చౌరస్తా..**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణలోని 12వ వార్డు. వైన్స్ షాపులకు అడ్డగా మారింది. ఆ వార్డులో ఇప్పటికే రెండు వైన్స్ షాపులు గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. నూతన మద్యం షాపుల టెండర్లలో షాపు వచ్చిన ఓ వ్యాపారస్తుడు అదే ఏరియాలో షాప్ పెట్టడానికి దొంగ చాటుగా రాత్రికి రాత్రి కంటైనర్ ఏర్పాట్లు పనులను చేస్తున్నాడు. అప్పటికే చౌరస్తాలో నడుస్తున్న రెండు వైన్స్ ల యజమానులు అడ్డుకున్నారు. ఆదాయం మాత్రమే చూసుకుంటున్న ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కోట్లు ఖర్చుపెట్టి టెండర్లు వేసిన వ్యాపారస్తులకు వ్యాపారం నడుస్తుందా లేదా పెట్టిన ఖర్చైనా వస్తుందా లేదా అంటూ ఆలోచన చేయకుండా ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ పర్మిషన్లు ఇస్తూ తమ పొట్టలను కొడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా షాపులు వచ్చినవారు పాత షాపుల వారి మధ్య షాపులు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అంతంత మాత్రమే నడుస్తున్న రెండు మద్యం షాపులు. మూడోషాపు ప్రారంభమైతే వచ్చే కొద్దిపాటి గిరాకీ లో ముగ్గురు పంచుకొని ఎవ్వరికి రూపాయి లాభం రాకుండా నష్టాల ఊబిలోకి చేరుకునే ప్రమాదం ఉంది అని పాత షాప్ ల వారు లబోదిబో మంటూ ఆందోళన చెందుతున్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ చాట్ల తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్లుగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాపులు ఎక్కడైనా పెట్టుకోవచ్చు అని పర్మిషన్లు ఇవ్వడంతో కొత్తగా



షాపులు వచ్చినవారు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ షాపులు తెరుస్తున్నారని పాత మద్యం దుకాణదారులు వాపోతున్నారు. షాపులు ఉన్నచోట ఇంకొక షాపు పెట్టకూడదని నిబంధనలు పెట్టకుండా ప్రభుత్వం తమలాభమే చూసుకుంటూ మద్యం వ్యాపారుల ఆర్థిక వనరులను దెబ్బతీస్తున్నదని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోట్ల రూపాయలు పోసి మద్యం దుకాణాలకు టెండర్లు వేస్తే ఒకటి లేదా రెండు షాపులు మాత్రమే వచ్చి అనేకమంది అప్పుల పాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వచ్చిన కొత్త షాపు నైనా నడుపుకుందామంటే ఇతర రాష్ట్రాల జిల్లాల నుండి షాప్ లో వచ్చిన వారు సంవత్సరాల తరబడి వ్యాపార రంగంలో స్థానికంగా ఉన్న వారి దుకాణాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా షాపులు తెరుస్తుండడంతో ప్రస్తుతం నడుస్తున్న వైన్స్ వ్యాపారాలు షాపులు నడవక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి అయిన హౌసింగ్ బోర్డ్ కాలనీ చౌరస్తా మీద ఇప్పటికే రెండు వైన్స్ లు నడుస్తున్నాయి. మరో వైన్స్ షాపు ప్రారంభించడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇక ఆ చౌరస్తా మద్యం దుకాణాలకు అడ్డగా మారి మందుబాబుల ఆగడాలకు కేంద్రంగా మారనున్నది. ఆ ప్రాంతంలో ఫంక్షన్ హాళు ,, నివసించే కాలనీలు, విద్యాలయాలు, దేవాలయాలు, మసీదులు ఉన్నాయి.

ఇప్పటికే సాయంత్రం 6 గంటలు అయిందంటే ఆ చౌరస్తా మద్యం బాబుల కొనుగోళ్లతో కిక్కిరిసిపోతుంది. ఇక మూడవ షాపు కొత్తగా ప్రారంభమైనట్లయితే పిల్లలు, మహిళలు చౌరస్తాలో తిరిగే పరిస్థితులు ఉండవని కాలనీవాసులు అభిప్రాయ పడుతున్నారు. ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి మూడవ షాపు ఏర్పాటుకు పర్మిషన్ ఇవ్వకూడదని ఇచ్చినట్లయితే ధర్నా రాస్తారోకో ఆందోళన చేసి కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామంటున్నారు. ఇక్కడ కాకుండా మరి ఎక్కడైనా పెట్టుకోవడానికి అవకాశం ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతంలోనే కొత్త మద్యం దుకాణం పెట్టాల్సిన అవసరం ఏందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.






# అయిలాపూర్ రోడ్‌ను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
రోడ్డు దుస్థితి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే అధికారులకు వివరంగా తెలియజేశారు..ప్రతిరోజూ ఈ రోడ్డును ఉపయోగించే ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు..రోడ్డు మరమ్మతులు, రీ-కార్పెటింగ్ పనులను తక్షణమే ప్రారంభించేలా, అవసరమైన సాంకేతిక నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీర్లకు ఆదేశించారు..అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చుకునేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.. ప్రజలకు మరింత సురక్షితమైన, నాణ్యమైన రహదారులు అందించడమే లక్ష్యమని ఈ సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా స్థిరమైన రోడ్ నిర్మాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ శ్రీనివాస్, డిఈ సత్యనారాయణ, ఏ.ఈలక్ష్మీకాంత్ ,ఫైజాన్ తదితరులున్నారు..

# శివాలయం భూమిని ఆక్రమణల నుండి విముక్తి కల్పించాలనీ వినతి

**పోలీసు స్టేషన్ ముందు నిరసన, తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన**

**మోటకొండూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
మోట కొండూరు మండల కేంద్రంలోని 566, 567 సర్వే నెంబర్ లలో శివాలయం గుడి తో పాటు 3 ఎకరాల భూమి ఉందని హా భూమిని కొందరు ఆక్రమించుకొని






కబ్జాలో ఉన్నారని వారిని ప్రభుత్వం తక్షణమే ఆక్రమించిన వారిని తొలగించి హద్దురాల్లు నాటి శివాలయానికి వదిలేయాలని,లేనిచో మోటకొండూరు అయ్యప్ప స్వాములు,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని డిమాండ్ చేస్తూ మోటకొండూరు అయ్యప్ప సేవా సమితి సభ్యులు మోటకొండూరు తహసిల్దార్ నాగదివ్య కు వినతిపత్రం అందజేశారు.

**పోలీసు స్టేషన్ ముందు అయ్యప్ప స్వాముల ధర్నా**

అయ్యప్ప సేవా సమితి గురుస్వామి బాస్కరుని రఘునాధరాజును చరవాణిలో వ్యక్తిగత దూషణలకు పాల్పడిన వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరుతూ మోటకొండూరు పోలీసు స్టేషన్ ఆవరణలో అయ్యప్ప స్వాములు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాస్కరుని రఘునాథరాజు, ఎగ్గిడి కృష్ణ, గాజుల బాలరాజు, కనపర్తి నాగేశ్వరరావు, వెంకటి మల్లేష్ యాదవ్, బాల్ద నర్సింలు, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, బుగ్గ పాండు, బుగ్గ రమేష్, కొల్లూరి మల్లేష్, స్వాములు తదితరులు పాల్గొన్నారు


# గ్రామ పరిపాలన ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆవిర్భావ సభకు వేలాదిగా తరలి రండి

**దాసరి వీరన్న ముదిరాజ్ జిపిఓ రాష్ట్ర నాయకులు**



**మోత్కూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** గ్రామ పరిపాలన అధికారుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికై ఈనెల 23న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ పరిపాలన ఉద్యోగ అసోసియేషన్ నూతన ఆవిర్భావ సభను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకులు దాసరి వీరన్న ముదిరాజ్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిపిఓ ఉద్యోగుల హక్కులను ఆత్మగౌరాన్ని కాపాడుకొనుటకు ఈ సభలో చర్చించనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల అభివృద్ధితోపాటు ఆర్థికంగా, సామాజిక రంగాలలో అభివృద్ధి తలంపుతో డి సి ఏ, టిజిటిఏ , టి జి ఆర్ ఎస్ ఏ, జీపీఓల సంఘాలను సృష్టించి రెవెన్యూ శాఖల స్థాయి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యోగుల ఐక్యతను చేర్చి మహాశక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.అచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ లు పాల్గొంటారని వీరన్న తెలిపారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి జీపీఓలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** ఆత్మకూర్ మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలోని మోత్కూర్ సహకార సంఘం వైస్ ఛైర్మెన్ బండ పద్మా అయిలయ్య అమ్మ బండ కొమరమ్మ మరణించడం జరిగింది. శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి కుటుంబాని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ తాజా మాజీ సర్పంచ్ సామ వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు బండ కృష్ణ ఆనంద్ వార్డ్ మెంబెర్ రాజు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి యెల్లంల సంజీవరెడ్డి ఆర్థిక సహాయం

**మోటకొండూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన సామ నవీన్ రెడ్డి ఇటీవలి మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యేల్లంల



సంజీవరెడ్డి వారికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. శనివారం దశదినకర్మ కావడంతో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరామర్శించి యేల్లంల సంజీవరెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు.

## ఎస్సై చిరంజీవిని కలిసిన పదోన్నతిపై వచ్చిన హెడ్ కానిస్టేబుల్స్

**కోరుట్ల, నవంబర్ 21 (వార్త వేదిక సూర్య):** కోరుట్ల పోలీసు స్టేషన్‌లో నిజామాబాద్ నుండి పదోన్నతి పై వచ్చిన ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ కే చిన్నయ్య,ఎం లింబాద్రిలు ఎస్ఐ ఎం చిరంజీవికి రిపోర్ట్ చేసి మర్యాద పూర్వ కంగా కలిశారు.




ఈసందర్భంగా ఎస్ఐ ఎం.చిరంజీవి వారిని స్వాగతించారు.

## 2వ వార్డు హాజీపూరాలో పర్యటించిన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలోని 2వ వార్డు హాజీపూరా కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ వార్డులోనిడ్రైనేజీ,రోడ్లు,శానిటేషన్ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.మొన్న మంజూరైన నిధులలో భాగంగా వార్డులో అవసరమైన పనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మున్సిపల్ డీఈ, కమిషనర్‌లను ఎమ్మెల్యే ఆదేశించారు.వార్డు ప్రాంతం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా రోజువారీ శుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని వార్డ్ ఆఫీసర్,మున్సిపల్ సిబ్బందికి



సూచనలు చేశారు.ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని త్వరిత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

2వ వార్డులో పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులు కూడా వెంటనే పూర్తి చేసేలా తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్య క్రమంలో మాజీ కాన్సిలర్ లు పట్టణ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఫహీమ్, 2వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వాషిక్ రహమాన్, ఎండీ తహసీర్, ఎండీ అభిద్, ఆనంద్,ఎండీ అస్లాం,ఎండీ అజ్మత్, ఎండీఇమ్రాన్, ఎండీఇలియాస్, ఖలీల్, యూసుఫ్ అలీ,ఎండీ. షెబాజ్ అలీ, నసీర్,మసూద్,అలీమ్, ఎండీ.షోయబ్ అలీ, బుర్హాన్, రాయన్, ఒసామా, ఆరిఫ్, ఉమర్, సుఫియాన్, జావీద్, వాజీద్, మునీర్, అఫ్రోజ్, చాంద్, థమ్సీర్, అల్మాస్, సమీర్,మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






# ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ**

**మోటకొండూరుకు చేరుకున్న సిపిఐ కళాజాత బస్సు యాత్ర**

**ఘనంగా బతుకమ్మలు, పూలమాలతో బైక్ ర్యాలీ తీసి స్వాగతం పలికిన సిపిఐ శ్రేణులు**

**మోటకొండూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలతో మత విద్వేషాలు సృష్టిస్తూ హిందూ ముస్లింల మధ్య అన్నదమ్ముల లాంటి సంబంధాలను చెడగొడుతూ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నా యని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీలు అన్నారు. ఈనెల 15 న ఆదిలాబాద్ జిల్లా నుండి ప్రారంభమైన సిపిఐ పార్టీ కళాజాతకు శుక్రవారం మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డి గూడెం,మోటకొండూరు మండల కేంద్రంలో బతుకమ్మలతో మహిళా కార్యకర్తలు, సి పిఐ శ్రేణులు బైక్ ర్యాలీలతో ఘనంగా జన నీరాజనాలతో స్వాగతం పలికారు.మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు.

అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటూ నియామకాలు చేపట్టక యువకులు దొంగల్లా మారుతున్నారని గంజాయి మద్యం లాంటి డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు .మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టుల ప్రోత్బలంతో చట్టం చేసి పేద కూలీలకు వంద రోజులు పని కల్పించిందని, ప్రస్తుత బీజేపీ సర్కార్ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ఉపాధి పథకం కొనసాగింపుకై గ్రామీణ ప్రాంతాలలో కార్మికులు కర్షకులు సంఘటితం అవ్వాలని, రోజుకు 700 రూపాయలు కూలీ, ఏడాదిలో 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ విధానాన్ని అమలు పరుస్తున్నాయని తిప్పికొట్టేందుకు కార్మికులు కర్షకులు సంఘటితమై సిపిఐ పార్టీ అడుగుజాడలో సాగాలని, డిసెంబర్ 26న జరిగే ఖమ్మం బహిరంగ సభకు ప్రజలు అభిమానులు భారీగా తరలి రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డి జి నరేంద్ర ప్రసాద్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతరాజు ఉప్పలయ్య, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోద శ్రీరాములు, యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య,ఎ ఐ టి యు సి జిల్లా ప్రదాన కార్యదర్శి యం డి ఇమ్రాన్, జిల్లా మహిళ సమాఖ్య కార్యదర్శి బండి జంగమ్మ, ఎ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్,ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పుల శాంతి కుమార్, మండల సి పి ఐ కార్యదర్శి గాదేగాని మాణిక్యం, సహయ కార్యదర్శి ఆలేటి బాలరాజు,మండల మహిళ కార్యదర్శి మంచాల రాధమ్మ, సినియర్ నాయకులు రేగు సిద్దయ్య, చెక్క వెంకటేశ్, పల్లా వెంకన్న,సూదగాని వెంకన్న శంషుద్దీన్, శెనిగల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్కు స్థలమును అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయాలి

- **పార్కును కబ్జా చేసేందుకు చూసిన వ్యక్తులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి**
- **జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

**ఎల్ బి నగర్, నవంబర్21(వార్త వేదిక సూర్య):** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో వినియోగంలో ఉన్న శ్రీ చత్రపతి శివాజీ పార్కును అక్రమంగా కొంతమంది ప్రైవేటు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆ రిజిస్ట్రేషన్ లను వెంటనే రద్దు చేయాలని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీ వాసులతో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ శ్రీపురం కాలనీలో సుమారు 5000 గజాల స్థలాన్ని పార్కు కోసం మరియు కొన్నిచోట్ల కమిటీ హాల్ కోసం, క్రీడా ప్రాంగణం కోసం స్థలాలను వదిలి పెట్టడం జరిగింది. అందులో భాగంగా పార్కు స్థలములో ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు వెచించి పార్కు స్థలమును అభివృద్ధి చేయడం జరిగింది. ఆ స్థలములను కొందరు వ్యక్తులు వనస్థలిపురం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గారితో కలిసి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ సమస్యను కాలనీవాసులు కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు మల్కాజ్గిరి




పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి, మరియు ఎంపీ గారి చొరవతో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి తప్పుడు రిజిస్ట్రేషన్ కు సహకరించిన ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ ను వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది మరియు త్వరలోనే ఈ రిజిస్ట్రేషన్ పత్రాలను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేయడం జరిగింది. అలాగే తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తుల పైన చట్టపరమైన మరియు న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. ఈ రిజిస్ట్రేషన్ సమస్యను వెంటనే పరిష్కరించిన గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ముత్యమ్ రావు, మహేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, సికిందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, విఠల్ రెడ్డి, అరవింద్ రెడ్డి, పాండు రంగం, వెంకట్ రెడ్డి, రాజేందర్, వెంకట్ రమణారెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నరసింహారెడ్డి, విద్యాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి

**ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోరుక ఎల్లేష్**

**ఘనంగా ప్రపంచం మత్స్యకారుల దినోత్సవం**

**మోటకొండూరు,నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** ముదిరాజులంతా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు జోరుక ఎల్లేష్ ముదిరాజ్ అన్నారు . ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామంలో పెద్దమ్మ గుడి ఆవరణలో ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులంతా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు, అన్ని పార్టీలు ముదిరాజులను తక్కువగా చేస్తూ రాజకీయంగా వాడుకుంటూ లబ్ధి చెందుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ముదిరాజులు గ్రామాల్లో పోటీ చేసి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు . రాజకీయ పార్టీల మోసాలు తిప్పి కొట్టాలంటే ప్రతి ఒక్కరు రాజకీయంగా చైతన్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జోరుక ఎల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గుర్రాల పాండు, ప్రధాన కార్యదర్శి గంగారబోయిన రమేష్, మాజీ అధ్యక్షులు గుర్రాల



రామకృష్ణ, గుర్రాల కిష్టయ్య, గుర్రాల రవి, నాయకులు గుర్రాల పరమేష్, గంగబోయిన ఎల్లయ్య, మంత్రి నరసింహ, రాపాక వెంకన్న, మైసయ్య,ఈర్ల జహంగీర్,అన్నబోయిన నాగయ్య, నరసింహ, గుర్రాల నరసింహ, అన్నెబోయిన కనకయ్య,రంజిత్, స్వామి, నీల రాజు, ఉమేష్, మచ్చగిరి, కుమార్, మనీష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఊరికి దూరంగా వైన్స్‌లను ఏర్పాటు చేయాలి

**నేతాజీ యువజన సంఘం, పద్మశాలి మహాజన సంఘం, కల్లుగీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుకు వినతి పత్రం అందజేత**

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 21 (వార్త వేదిక సూర్య):** ఇళ్ల మధ్య ఉన్న వైన్స్‌లను పట్టణానికి దూరంగా తరలించాలని కోరుతూ శుక్రవారం నేతాజీ యువజన సంఘం, పద్మశాలి మహాజన సంఘం, కల్లుగీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఎక్సైజ్ సూపరిం టెండెంట్ విష్ణుకు వినతి పత్రం అందజేశారు. జనావాసాల మధ్య రోడ్డు పక్కన స్కూళ్లకు సమీపంలో వైన్స్ షాపులు నిర్వహిస్తుండడంతో ప్రజలు మహిళలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపైనే వాహ నాలు పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, వైన్సును ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. పర్యాటక




కేంద్రమైన పోచంపల్లికి దేశ విదేశీయులు పర్యాటకులు, అధికారులు వ్యాపా రులు, ప్రముఖులు విచ్చేస్తుంటారని, ప్రధాన చౌరస్తాలో వైన్స్ ఏర్పాటుతో రద్దీ ఏర్పడుతుందని తెలిపారు. వైన్స్‌లను ఊరికి దూరంగా ఏర్పాటు చేయకపోతే ఆందోళన కార్య క్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు సార బాలయ్య గౌడ్, సంఘ అధ్యక్షుడు గుని గంటి రమేష్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్, నాయకులు గునిగంటి మల్లేష్, కొయ్యడ నరసింహ, గుండు పాండు, గంజి అంజయ్య, వేముల సుమన్, వంగూరి రాజు, పూల నరసింహ , జల్లా వైకుంఠం, రుద్ర వెంకటయ్య, రచ్చ అంజయ్య, గీతాచారి, వారాల బస్వారెడ్డి, మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మ, గుండు రాజమణి, పూల లత, కండి విజయలక్ష్మి, భారత కల్పన, ఆరవ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## ప్రథమ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** చందంపేట మండలంలోని కాట్రావత్ తండా గ్రామానికి చెందిన కేతావత్ మౌనిక సుమన్ గార్ల కుమార్తె (ఆరోహీ) ప్రథమ జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ ఎంపీటీసీ, గోప్య, జైపాల్, లక్ష్మణ్, అఫ్రోజ్, అంజి, పుల్లయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస మహాపూజలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
కార్తీకమాసం ముగింపు సందర్భంగా దేవరకొండ పట్టణంలోని స్థానిక శివాలయంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించిన మహాపూజ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హారతులు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యే గారిని ఆశీర్వదించి తీర్థ-ప్రసాదాలు అందజేశారు. కార్తీకమాసంలో భక్తి తపస్సు, దానం అత్యంత పున్యప్రదమని,






దేవాలయాల్లో నిర్వహించే ఈ శుభకార్యాలు ప్రజల్లో ఆధ్యాత్మికత పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, పానుగంటి మల్లయ్య, శీల వెంకన్న, కర్నాటి పురుషోత్తం, బెజవాడ నరేందర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు

## పులుపాల యాదమ్మ మృతి బాధాకరం

### కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజేపి సినియర్ నాయకులు మనోహర్ రెడ్డి గారి తల్లి గారైన పులుపాల మాదమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ వారి స్వాగ్రామానికి చేరుకోని యాదమ్మ



పార్థివ దేహానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ విజయ్,అనిల్ రెడ్డి,మోతిరాం నాయక్,యాదయ్య, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ క్లాక్ టవర్‌లోని గడియారాలు రిపేరు చేయాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

**నల్లగొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** నల్గొండ సెంటర్లో ఉన్న క్లాక్ టవర్ లో ఏర్పాటు చేసిన గడియారాలు కొన్ని నెలలుగా పనిచేయక పోయిన, నల్లగొండ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గడియారం సెంటర్లో నిరసన చేపట్టారు.



ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. నల్లగొండ మున్సిపాలిటీ కి కోట్ల ఆదాయం ఉన్నా చిన్న, చిన్న పనులు కూడా చేయకుండా మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు అని అన్నారు. దశాబ్ద చరిత్ర గల గడియారం సెంటర్లో కనీసం గడియారాలు కూడా రిపేర్ చేయించలేని దుస్థితిలో మున్సిపాలిటీ అధికారులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండకి ఇదొక వారసత్వ సంపద, అనేక ఆందోళనలకు సజీవ సాక్ష్యం., అందరికీ సెల్ ఫోన్,గడియారం అందుబాటులో లేని కాలంలో నల్లగొండలో అతి పెద్ద గడియారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పట్లో ఈ గడియారం సమయాన్ని బట్టి అనేకమంది తమ పనులను చేసేవారు. గడియారం సెంటర్ లో చరిత్రకు గుర్తుగా ఉన్న గడియారాలను వెంటనే రిపేర్ చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నలగొండ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, జిల్లా కమిటీ సభ్యులు పాలాధి కార్తీక్, నాయకులు బాలరాజు, యువరాజ్, లక్ష్మణ్, రవి , మహేష్, రాము, హరీష్ తదితరులు పాల్గొన్నారు.








# పెండ్లిపాకల చెరువులో చేపపిల్లలు విడుదల చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లెపల్లి మండలం పెండ్లిపాకల గ్రామంలో శుక్రవారం మత్స్య శాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారంఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ గారు గంగా పూజ నిర్వహించి, అనంతరం చెరువులో చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్య కారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెండ్లిపాకల చెరువులో మొత్తం 9 లక్షల చేపపిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. మత్స్య కారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, చేపల సంపదను పెంపొందించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులలో ఒక కోటి 30 లక్షల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

పెండ్లిపాకల చెరువు రొయ్యల పెంపకానికి అనువైనది కావడంతో ఈ ఏడాది రొయ్య పిల్లలను కూడా విడదల చేస్తున్నట్లు తెలిపారు మత్స్య కారులకు అవసరమైన వలలు, పడవలు, వాహనాలను ప్రభుత్వం తరఫున అందజేసి వారి జీవనోపాధిని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు ప్రాంతీయ మత్స్య కారులకు సౌకర్యంగా చాపల మార్కెట్ నిర్మాణం అతి త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. చేప పిల్లల పెంపకం ద్వారా ఈ ప్రాంత మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అదే విధంగా రాబోయే మూడు సంవత్సరాల్లో ఎస్ ఎల్ బి సి పనులను పూర్తిచేస్తామని తెలిపారు 650 కోట్ల రూపాయల వ్యయంతో పెండ్లిపాకల ప్రాజెక్టును పునరుద్ధరించి ఈ ప్రాంతంలో సాగునీరు, తాగునీరు లభ్యతను పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ఈ ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయే రైతులకు పరిహారం త్వరితగతిన చెల్లిస్తామని పేర్కొన్నారు నిరాశ్రీతులకు R&R ప్యాకేజీ కింద పునరావాసం కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, యాదగిరి, కాసర్ల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ శక్రు నాయక్, జిల్లా సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు





# 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

### వ్యవసాయాన్ని సుస్థిరత రంగంగా తీర్చిదిద్దే దిశగా కీలక అడుగు

### రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా -ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
కొండమల్లెపల్లి మండలం గాజీనగర్ తండాలో 3 కోట్లు 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి నేడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగం సుస్థిరంగా అభివృద్ధి చెందేందుకు స్థిరమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకం అని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గాజీనగర్ ప్రాంతంలో ఉన్న లో వోల్టేజ్ సమస్యను పూర్తిగా నివారించి, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడం తమ ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ఒక సంవత్సరంలో దేవరకొండ నియోజకవర్గానికి 7 సబ్ స్టేషన్లు మంజూరు చేయించామని, అందులో పోగిళ్ళ, మేడారం, గాజీనగర్ సబ్ స్టేషన్ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. దేవరకొండ నుండి గాజీనగర్ డబుల్ రోడ్ నిర్మాణం, గాజీనగర్ నుండి షాకవెల్లి వరకు మట్టిరోడ్డు నిర్మించడంతో పాటు, గాజీనగర్ నుండి మల్లేపల్లి వరుకు జరుగుతున్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, గాజీనగర్ గ్రామంలో సీసీ వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

పెండ్లిపాకల ప్రాజెక్టు అభివృద్ధి కారణంగా 100 మీటర్ల పరిధిలో ప్రభావితమయ్యే 40 కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌లో పునరావాసం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో డీఈ విద్యాసాగర్, ఏడి సైదులు, ఏఈ లక్కిదాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, యాదగిరి, కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబరాలు- 2025

### విజేతలకు సర్టిఫికెట్ల ప్రధానం

### - గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎంఈఓ మల్లికార్జునరావు

**నాంపల్లి, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబరాలు - 2025 జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి చెకుముకి సైన్స్ ఉపయోగపడుతుందన్నారు. శాస్త్రీయ ఆలోచనలు, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి చెకుముకి సైన్స్



సంబరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం చెకుముకి టెస్ట్ విజేతలను మండల విద్యాధికారి ప్రకటించారు. హైస్కూల్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరు, ప్రైవేటు విభాగంలో గాంధీజీ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం, గురుకుల విభాగంలో మోడల్ స్కూల్ విజేతలుగా నిలిచారు. విజేతలకు ఎంఈఓ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. విజేతలను అభినందించారు. జిల్లా స్థాయి జిల్లా స్థాయి చెకుముకి టెస్ట్ సంబరాలు నవంబర్ 28న జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి స్మృతిక్ స్మారక ఆడిటోరియంలో నిర్వహించబడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, శ్రీనివాస రావు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, సిఆర్పి కేశవులు, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, ముత్యాలు, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతు భరోసా లేదు - నేటికీ వడ్ల బోనసు రాలేదు

### తెలంగాణ రైతు సంఘం కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సాగర్

**నల్లగొండ,నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నేటికీ వడ్ల బోనస్ అందించకపోవడం దారుణమని తక్షణమే అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంచన పెల్లి పి ఎ సిఎస్ నల్గొండ ధాన్యం కొనుగోలు సెంటర్లో పరిశీలించి, రైతుల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రము లో వరి తరువాత పత్తి సాగు ఎక్కువ ఉంది .

సీసీఐ కొనుగోలు కేంద్రాలు కాటన్ మిల్లుల వద్దఏర్పాటు చేయటం వల్ల దళారీల జోక్యం పెరిగింది. సీసీఐ ఆంక్షలు క పాస్ ఆన్ లైన్ రిజిస్టర్, తేమ పేరు తో రైతు ల కు అనేక సమస్యలు వచ్చి ఇబ్బందులు పడుతున్న రు, అకౌంట్ లో డబ్బులు పడితే బ్యాంకు వారు అప్పు కింద పట్టుకొని ఇవ్వటం లేదు అన్నారుధాన్యం కొలుగొని కేంద్రానికి వచ్చి వారం రోజులు దాటిన బస్తాలు రాకపోవడం కాంటాలు కాకపోవటం పట్టాల ఖర్చులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు యాసంగి వడ్ల బోనస్ ఇంతవరకు అందలేదని ఇప్పుడు ఇస్తానన్న బోనస్ ఎప్పటిక అందుతుందని రైతులు ఆందోళన వ్యక్తపరిచారు రైతులకి మూడు కార్లు ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవడంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారాలను అశ్రయిస్తూ అదనపు వడ్డీలకు తెచ్చుకొని అతివృష్టి అనావృష్టితో పంటలు పూర్తిగా నష్టపోయి పీకల్లోతు అప్పుల్లో కూలిపోయారని ఆవేదన వ్యక్తుపరిచారు నేడు ఎకరానికి 40 వేలు ఖర్చు వస్తున్న దిగుబడి మాత్రం 30 నుంచి 35000 వచ్చిందని కౌలు



రైతులు ఎకరానికి 30000 నష్టపోయారని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవా లని డిమాండ్ చేశారు.

రైతులకు గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి తక్షణమే ఎకరానికి 50,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలుచేసి రైతులను ఆదుకోవాలని తక్షణమే బకాయిగా ఉన్న రైతు భరోసా బోనసులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు.

కౌలు రైతులకు కూడా గుర్తింపు కార్డులను ఇచ్చి రైతు భరోసా పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ఐకెపి వారు సెంటర్లను గుర్తించి అడుగున సిసి ఏర్పాటు చేసి ప్రభుత్వమే పట్టాలని అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,కందాల ప్రమీల,జిల్లా నాయకులు కుంభం కృష్ణా రెడ్డి, అశోక్ రెడ్డి, నర్సింహా, మధు తదితర్లు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

**గట్టుప్పల, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల హైస్కూల్ లో విధులు నిర్వహిస్తున్న అటెండర్ ఎం.డి జహీరుద్దీన్ గురువారం సాయంత్రం విధులు ముగించుకుని తిరిగి చండూరు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురైన జహరుద్దీన్‌ను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించాగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న చండూరు మాజీ జడ్పీటిసి సభ్యులు కర్నాటి వెంకటేశం హైదరాబాద్‌లో జహీరుద్ధీన్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రు.10,000/- ఆర్థిక సహాయం ఆయన భార్యకు అందజేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## పేద ప్రజల ఆశాజ్యోతి గులాం రసూల్

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్, నవంబర్ 21 (వార్త వేదిక సూర్య):** ప్రజా ఉద్యమాలలో గులాం రసూల్ త్యాగాలను మరువలేమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. నేడు ఆయన 10వ వర్ధంతి సందర్బంగా చౌటుప్పల్ లో సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా, 2సార్లు జడ్పీటీసీ గా, ఎంపీటీసీగా విశేష సేవలందించారని, రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వ్యతిరేక ఉద్యమంలో అగ్రభాగన వేలాది ఎకరాల భూములను కాపాడడంలో రసూల్ పాత్ర మరువలేనిదని, రాచకొండ తండాలలో గిరిజనులకు ఆరాధ్యుడుగా రసూల్ నిడిచాడని, ఆయన చేసిన సేవలను గిరిజనులు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజాప్రతినిదిగా ఉంటు అధికారులను మెప్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించెవారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, ఉబ్బు దర్శన్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికై సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

**చౌటుప్పల్, నవంబర్ 21 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ సిపిఎం పార్టీ సంయుక్త సమావేశం శుక్రవారం రోజున కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎండి జహంగీర్







గారు హాజరై మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికై సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి గత రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధికి కుంటుపడ్డాయని అన్నారు. గ్రామీణ సమస్యలపై సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు. మిగతా అన్ని పార్టీలు ఎన్నికల సందర్భంగా నే పనిచేస్తారని కమ్యూనిస్టు లు ప్రజాప్రతినిధులుగా ఉన్నటువంటి గ్రామాలు నిస్వార్ధంగా అవినీతి రైతంగా, నిబద్ధత తోటి, క్రమశిక్షణ తోటి, గ్రామాల అభివృద్ధి చేశారని అన్నారు. స్థానిక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, నాయకులు బండారు నరసింహ గొప్ప గోని లక్ష్మణ్ దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, ధర్మారెడ్డి ,ఐలయ్య, జంగయ్య ,రాములు ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మౌన నేస్తాలు

భగ భగ మండుటెండలో జడువక మనకు
చల్లని నీడతో స్వాగతమిచ్చె చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని
మొక్కలను నాటు నాటించు
బడిపిల్లలకు బెంచిలై,బడిపంతులకు కుర్చీలై
ప్రేమతో వారిని బరువనక మోసే
చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని
తెలుసుకోని, మొక్కలను నాటు, నాటించు
వృద్ధాప్యములో పెద్దకొడుకువోలే చేతికర్రై
సేవలందించే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని, మొక్కలను నాటు నాటించు
దివ్య ఔషధాలు అందించి మహమ్మారి
రిజబ్బులను నయం చేసే చెట్లు మన చుట్టూ
ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని
మొక్కలను నాటు నాటించు
విందు వినోదాల్లో మధుర ఫలాలు అందించి
నీకు పేరు ప్రఖ్యా తలు తీసుకవచ్చే చెట్లు
మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని
తెలుసుకోని మొక్కలను నాటు నాటించు
సకాలంలో వర్షాలు అందించి రైతన్నల పాలిట
కల్పవృక్షమైనిలిచే చెట్లు మన చుట్టూ ఉన్న
మౌన నేస్తాలు అని తెలుసుకోని
మొక్కలను నాటు నాటించు
మన పుట్టుక నుండిగిట్టేవరకు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు మన మనుగడకు
జీవనాధారం నిలిచే చెట్లు మన చుట్టూ
ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని
మొక్కలను నాటు నాటించు



**రచన : మంజుల పత్తిపాటి**
**మాజీ డైరెక్టర్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ**
**యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**



# గీతన్నల రణభేరి బహిరంగ సభ జయప్రదం చేయండి

**వృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు**

**చండూరు, నవంబర్ 21 (వార్త వేదిక సూర్య):**
ఈనెల 28న తేదీన సూర్యాపేటలో జరిగే గీతన్నల రణబేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని వృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు అన్నారు. శుక్రవారం చండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో గీత కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 28న సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వేలాదిగా గీత కార్మికులు తరలి రావాలని ఆయన గీత కార్మికులకు పిలుపునిచ్చారు.బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘమ ని,ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టిలు, పెన్షన్, ఎక్స్గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలన్నారు.నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కొండాపురం గ్రామ అధ్యక్షులు గుణగంటి యాదయ్య, గీత సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీశైలం, కర్నాటి యాదయ్య, చంద్రమౌళి, శ్రీధర్, గిరి బ్రహ్మయ్య, అయితగొని నరసింహ , బోయపల్లి అంజయ్య, అప్పలయ్య, బిక్షం, బజారు తదితరులు పాల్గొన్నారు







## దేవుడు లేనిదే ఈ సృష్టి లేదు అని గ్రహించాలి

**అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ**





**చౌటుప్పల్, నవంబర్ 21 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శుక్రవారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరన మిడి ప్రదీప్ జీ - ప్రణతి, దంపతులు వారి కుమారుడు అభినవ కార్తికేయ, కూతురు హరిణి బాయి, అమ్మ నర్సమ్మ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేసినారు ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతు దేవుని మహిమ లేనిదే ఈ జగత్ లేదు పంచ భూతలను ఆ దేవుడే మానవ మనుగడ కోసం సృష్టించినాడు సకలచర జీవులలో ఆ భగవంతుడు ఉన్నాడు వాటిని మనము కాపాడుకుంటే మానవ మనుగడ కొనసాగుతది లేక వినాశనం తప్పదు అందుకే ప్రతి మనిషిని ప్రతి ప్రాణిని ప్రేమగా అందరించాలి అన్నాడు అయ్యప్ప అనుగ్రహం సకలక్షర జీవరాశులపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి సుక్క సుదర్శన్ ఉస్కాగుల నాగరాజు కుంటల శశికాంత్ పాశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యకీన్పూర్ 5వ వార్డు ప్రధాన రహదారిని బాగు చేయాలని కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన స్థానికులు


**కోరుట్ల, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
కోరుట్ల మున్సిపల్ పరిధి విలీన గ్రామం యకీన్ పూర్ గ్రామం 5వ వార్డ్ బైపాస్ ప్రధాన రహదారి కి మరమ్మత్తులు చేపట్టాలని, పడిగేల శ్రీనివాస రైస్ మిల్ నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు గుంతలుగా ఉన్న రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ కింది (పాత) వాడకట్టు రెడ్డి సంఘం రైతులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యకిన్పూర్ గ్రామం బైపాస్ గతంలో మల్లన్న స్వామి దేవాలయం వైపు ఎక్కువగా ఉండేదని కాలక్రమేనా 6 వ వార్డు బస్టాండ్ ప్రాంతం వైపు పెరిగినందున పాత వాడకట్టు దారులను, వీధిలైట్లను, మురికి కాల్వలను పట్ల అశ్రద్ధ చేయకుండా ఈ దారి వెంట యకిన్పూర్ గ్రామం తో పాటు కోరుట్ల, సంగెం, నాగులపేట గ్రామాలకు వెల్లె సౌలభ్యం ఉన్నందున అన్ని విధాలుగా మరమ్మత్తులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామానికి వచ్చే ప్రధాన మూలమలుపు వద్ద



హైమాస్ లైట్లను ఏర్పాటు చేయాలని ఎల్లమ్మ దేవాలయానికి వెల్లే రహదారి అధ్వానంగా గుంతలతో నడవలేని స్థితిలో ఉందని ఇట్టి ఆలయానికి వెల్లే ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టి భక్తులకు రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పేర్కొన్నామని 5వ వార్డ్, 6వ వార్డ్ పాతవాడకట్టు రైతులు వివరించారు.

## చేనేతకార్మిక సంఘం పోరాట ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ

**మోత్కూర్రు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** చేనేత కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేయడంతోనే రాష్ట్ర ప్రభుత్వం చేనేత రుణమాఫీతో పాటు నేతన్న భరోసా అమలు అమలుకు శ్రీకారం చుట్టిందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు తెలిపారు. శుక్రవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత వ్యవస్థలో ఉన్న రుణమాఫీ, నేతన్న భరోసా వంటి కీలక పథకాలను ప్రభుత్వం ప్రకటించి 2 సంవత్సరాలు గడిచినా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. చేనేత కార్మికుల సమస్యలపై అనేకసార్లు రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనం శాంతికుమార్, గంజి మురళీధర్, ముషం నరహరి తదితర నేతలు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కమీషనర్ శైలజ రామయ్యర్ లను సమస్యల పరిష్కారంపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఈనెల 20న



కమీషనర్ కార్యాలయం ముందు భారీ ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు.

ఈ ఆందోళన గుర్తించిన ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించడం పట్ల ఇది చేనేత కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. చేనేత కార్మికులకు ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనియెడల భవిష్యత్‌లో చేనేత కార్మికుల సత్తా ఏమిటో మరోమారు చూపిస్తామని హెచ్చరించారు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే కేటీఆర్ అరెస్ట్ నాటకం

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్ రెడ్డి**

**మోత్కూర్రు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):**
పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజాభిప్రాయాన్ని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ నాటకాలు ఆడుతోందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేస్తామని కాంగ్రెస్ నేతలు అనడం పూర్తిగా రాజకీయ లాభం దృష్ట్యా తీసుకున్న నిర్ణయమేనని అన్నారు. ఎన్నికలు వస్తున్న క్రమంలో వివిధ కేసుల అంశం తెరపైకి రావడం యాదృచ్ఛికం దురుధృష్టకరమన్నారు. బారాస ప్రభుత్వ హాయంలో నిజంగానే అవినీతి జరిగి ఉంటే, గత రెండేళ్లలో ఎందుకు అరెస్టు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఎలా గెలిచారో వారికే తెలుసని, అయితే అలాంటి రాజకీయపు ఆటలు పంచాయతీ ఎన్నికల్లో సాగవని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు రమేశ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, కారు రేసింగ్ వ్యవహారంలో అవినీతి లేనప్పటికీ, ఉద్యమ నాయకులను లక్ష్యంగా చేసుకొని అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు నష్టం కలిగిస్తుందన్నారు. ప్రజాపాలనను పక్కన పెట్టి, గాలి మాటలతోనే ప్రభుత్వం నడుస్తోందని, ప్రభుత్వ వైఖరికి ప్రజలు త్వరలోనే సమాధానం చెబుతారని హెచ్చరించారు. భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో అక్రమ అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య , మాజీ ఎంపిటిసి పానుగుళ్ల విష్ణుమూర్తి. బి.ఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, స్థానిక నాయకులు గజ్జి మల్లేశం, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాస అమావాస్యను పురస్కరించుకొని మహా రుద్రాభిషేకం



**కోరుట్ల, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణం బస్టాండ్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం కార్తీక మాస అమావాస్య ను పురస్కరించుకొని మహా రుద్రాభిషేకం అన్నపూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఈఓ ఎం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, అర్చకులు ఉద్దంటి శ్రీకాంత్, శ్రీధర్, శ్యాంసుందర్ మాజీ కమిటీ గుంటుక జ్ఞానేశ్వర్, గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్ కైంకర్యం భక్తులు: నీలి శ్రీనివాస్, కొమ్ముల జీవన్ రెడ్డి, ముదిగొండ మనోజ్, ముక్క చిన్న ధర్మరాజు, గాండ్లోజి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## నైపుణ్యశిక్షణతో ఉన్నతావకాశాలు

### నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు

**కోరుట్ల, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** ప్రాజెక్ట్ యువలో భాగంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఐక్యూమైండ్స్ సంయుక్తంగా నిర్వహించిన సెమినార్ లో యువతను ఉద్దేశించి ప్రసంగించిన డాక్టర్ రఘుగారు. యువత తమ లక్ష్యాల కోసం శ్రమించాలని తల్లిదండ్రుల కలల్ని నెరవేర్చాలని నిత్యసాయి ట్రస్ట్ తరపున తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు,




అనంతరం యువత చేత డ్రగ్స్, మత్తుపదార్థాలు,చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామని, భాద్యత గల పౌరులుగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.వారికి బుక్స్,స్టడీ మెటీరియల్ అందించారు.ఈ కార్యక్రమంలో బొచ్ ఇండియా కోఆర్డినేటర్ కలీమ్ ,ఐక్యూమైండ్స్ సీఈఓ యాసిన్ గారు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ఎన్ కౌంటర్లను తక్షణమే ఆపివేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ


**భూదాన్ పోచంపల్లి,నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** బూటకపు ఎన్కౌంటర్లను ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలు కోర్టులు ఉన్నప్పటికీ రాజ్యాంగబద్ధంగా కోర్టుకు అప్పజెప్పకుండా ప్రాణాలతో పట్టుకొని కాల్చి చంపడం రాజ్యాంగం విరుద్ధం కాదని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక ఆపరేషన్ కగార్ బూటకపు ఎన్కౌంటర్లను ఆపాలని, ఎన్కౌంటర్లు అన్నీ ప్రభుత్వ హత్యలే అని, ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జి తో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం సాగిస్తున్న మారణకాండను ఆపాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతగల నరసింహ, కొత్త బాబు యాదవ్, పాక లింగస్వామి, పందుల సత్తయ్య, పాక కొండయ్య, పోలోజు సత్యనారాయణ, గంగ దారి అంజయ్య, ఉయ్యాల శ్రీను, గంగ దారి అశోక్, పోలోజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట గురుకుల హాస్టల్ లీగల్ ఎయిడ్ క్లినిక్

**రామన్నపేట,నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల నందు శుక్రవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. అక్కడ విద్యార్థులకి, కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి




విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. వసతి గృహం నందు విద్యార్దులు ఉపయోగించే వాష్ రూమ్, టాయిలెట్స్, క్లీనింగ్, వంట గదులు, అన్ని పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్న లీగల్ సర్వీసెస్ టీమ్ దృష్టికి తీసుకురావాలి సూచించారు. విద్యార్దులకి ఏర్ బి ఎస్ కే ద్వారా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను, విధానం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు కానుగంటి శ్రీశైలం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.






## మేడారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

**వ్యవసాయ సుస్థిరతకు ప్రాధాన్యం కల్పిస్తాం.**

**రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ప్రజా ప్రభుత్వం ప్రధాన కర్తవ్యము: ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** పీఏపల్లి మండలం మేడారం గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ. 2 కోట్లు 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే 33/11 కేవీ సబ్ స్టేషన్ పనులకు నేడు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకం అని, రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు



లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు పడ్డ రైతులకు ఇకపై అలాంటి సమస్యలు సంభవించకుండా పూర్తి పర్యవేక్షణతో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో మేడారంతో పాటు పరిసర గ్రామాల్లో విద్యుత్ వోల్టేజ్ నిలకడగా ఉండి, వ్యవసాయ మోటార్లు, నీటి పారుదల వ్యవస్థలు మరింత సమర్థంగా పనిచేస్తాయని అన్నారు. అదేవిధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. మేడారం గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా వ్యవసాయ రంగం మాత్రమే కాకుండా గ్రామీణ జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి అయ్యేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి కార్యకర్తలు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే చెల్లించాలి

**ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర, జాతీయ నాయకులకు ఏఐఎస్ఎఫ్ వినతి**

**మోత్కూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయుటకు, , ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన కాస్మోటిక్ చార్జీలు వెంటనే చెల్లించాలని , మోత్కూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని. కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ రాష్ట్ర నాయకులు పశ్య పద్మ, వలి ఉల్లా ఖాద్రి, డిజి నరేంద్ర ప్రసాద్ లకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ గత నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయంబర్స్ మెంట్ లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి చేస్తుందని.... అందుకే సిపిఐ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మోత్కూరుకు శుక్రవారం నాడు ప్రచార జాత వచ్చిన సందర్భంగా ఈ ఫీజు రియంబర్స్ , స్కాలర్ షిప్,లతో పాటు మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏర్పాటు చేయాలని , వివిధ అంశాలపై జాతీయ రాష్ట్ర నాయకులకు వివరించినట్లు శాంతి కుమార్ చెప్పారు. తమ వినతిపై



జాతీయ, రాష్ట్ర నాయకులు స్పందించారని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం జానీ ,కళ్యాణ్, బెల్లి శ్రీకాంత్, చిప్పలపల్లి వంశీకుమార్ ,బన్నీ మోత్కూరు, అడ్డగూడూరు మండల నాయకులు రాంపాక చందు, సోహిత్,, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు నుండి నల్లగొండ బస్‌రూట్‌లో పల్లె వెలుగు బస్సులు నడిపించాలని విద్యార్థులు నిరసన..

**మోత్కూరు, నవంబర్ 21(వార్త వేదిక సూర్య):** మోత్కూరు నుండి నల్లగొండ రూట్ లలో గతంలో మాదిరిగానే పల్లె వెలుగు బస్సులు నడిపించాలని శుక్రవారం నాడు స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు వినతి పత్రాన్ని నల్లగొండ డి.ఎం.కు అందించాలని నల్లగొండ బస్ డ్రైవర్ కు అందించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ మోత్కూరు నుండి నల్లగొండ రూట్ లో గతంలో ఉదయం 7:10 సాయంత్రం 4:20 పల్లె వెలుగు బస్సులను ఆర్టీసీ అధికారులు నడిపించారని, ఇటీవల ఆస్థానంలో ఎక్స్ ప్రెస్ బస్సులు నడిపిస్తున్నారని, దీంతో బస్ పాసులు ఉన్న విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లె వెలుగు స్థానంలో ఎక్స్ బస్సులు మార్చడంతో ఇతర బస్సులు సకాలంలో రావటం లేదని తద్వారా తాము పాఠశాలకు సకాలంలో వెళ్లలేక




చదువులకు దూరమౌవుతున్నా మని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి గతంలో మాదిరిగా యధావిధిగా పల్లె వెలుగు బస్సులను నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**